నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక : 145 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 22-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

**నీలగిరి నిత్యపద్యం**
కందం

చెట్టును నరుకకు నరుడా
చెట్టును చేయదు నెపుడును చేటును మనకున్
చెట్టును పెంచుము శ్రద్ధగ
చెట్టే మానవ ప్రగతికి శ్రేయస్కరమౌ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే

న్యూఢిల్లీ,
విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ -మిగతా 2 లో



# నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

- రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

న్యూఢిల్లీ,
భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించ నున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ -ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల -మిగతా 2 లో



# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

- తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చిపోయావా
- యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదా
- కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,
తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ -మిగతా 2 లో




## వానాకాలంలో అకాల వర్షాలతోనే

# మేడిగడ్డ కుంగింది

- కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు
- విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్
- ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?
- చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

**హైకోర్టులో హరీష్ రావు, కేసీఆర్, తరపున న్యాయవాది వాదనలు**

హైదరాబాద్,
మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరపున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని -మిగతా 2 లో



# ఢిల్లీ సీఎం రేఖాగుప్తాకు భద్రత పెంపు

- Z-కేటగిరీ సెక్యూరిటీ

న్యూఢిల్లీ,
ఢిల్లీ సీఎం రేఖాగుప్తా పై దాడి జరిగిన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయి'(ప్రజావాణి) కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి ఆమె దగ్గరికి వచ్చి.. కొన్ని పేపర్లు అందజేశాడు. హఠాత్తుగా ఆమె చేయి పట్టుకుని తనవైపు లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఢిల్లీ సీఎం భద్రతపై ఆందోళనలను -మిగతా 2 లో



# ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే

- రైతులకు బండి సంజయ్ సమాధానం చెప్పాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

కరీంనగర్,
తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. యూరియా సరఫరా కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, కేంద్రం చుట్టూ తిరిగినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇక్కడున్న కేంద్రమంత్రులు కూడా పట్టించుకోక పోవడం దుర్మార్గమని అన్నారు. రైతుల పట్ల వారికున్న నిబద్దత ఇదేనా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో -మిగతా 2 లో

# సింహం బయటకు వచ్చేది వేటాడేందుకే..!

- మధురై బహిరంగ సభలో నటుడు విజయ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!




- సింహం సింగిల్‌గానే వస్తుంది
- మా పోటీ డీఎంకెతోనే
- బీజేపీ తమిళనాడుకు చేసిందేమీ లేదు
- మధురై సభలో నటుడు విజయ్ సింహగర్జన


మధురై-
తమిళ నటుడు విజయ్ పార్టీ తమిళగ వెట్రి కజగం మధురైలో భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన పార్టీ రహస్య ఒప్పందాలు చేసుకునే పార్టీ కాదని.. పొత్తుల కోసం అబద్ధాలు చెప్పడం, ప్రజలను మోసం చేసే పార్టీ కాదన్నారు. తమిళనాడు ప్రజలు, మహిళల, యువత తనతోనే ఉన్నారన్నారు. టీవీకే రాజకీయ లాభం కోసం కాకుండా.. ప్రజల సమస్యలను తీర్చేందుకు ఏర్పడిన పార్టీయేనన్నారు. తన ప్రసంగంలో తమిళనాడు మత్స్యకారులపై శ్రీలంక -మిగతా 2 లో

# ఏసీబీ పట్టుకున్న తహసీల్దార్

**రెండు రోజుల్లోనే మళ్లీ సీట్లో!**





**అన్నీ లలితమ్మ లీలలు**



- వ్యవస్థలపై ప్రజల్లో విస్మయం
- అవినీతి నియంత్రణపై ప్రశ్నార్థకం

**ఆమనగల్లు, ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో చిక్కిన అధికారి రెండు రోజులు గడవకముందే మళ్లీ అదే సీట్లో కూర్చోవడం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలో సంచలనం రేపింది. ప్రజల కళ్లముందే జరిగిన ఈ పరిణామం వ్యవస్థల బలహీనతను బట్టబయలు చేస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత మంగళవారం పట్టాదారు పాసుపుస్తకంలో జెండర్ సవరణ కోసం రైతు నుండి లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ లలిత, సర్వేయర్ రవిలను -మిగతా 2 లో



Transaction Details

| | | | |
|---|---|---|---|
| Transaction Id: | TTRC022513182694 | Application No: | 82694 |
| Name: | | Service Name: | RESIDENCE CERTIFICATE |
| Transaction Date : | 20/08/2025 | Amount: | 45 |
| Status: | Approved | Remarks: | NA |
| Approved / Rejected Date: | 21/08/2025 | Print Date: | 21/08/2025 |
| Printed By: | TS-RY058-1 | Franchisee Id/ VLE Id: | TS-RY058-2 |
| District : | RANGA REDDY | Mandal : | Amangal |



# తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

- కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా
- సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ



హైదరాబాద్
సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి -మిగతా 2 లో

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

(మొదటి తరువాయి)

సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ- ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్‌డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూడదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు- ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు- తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# వానకాలంలో అకాల వర్షం తోనే మేడిగడ్డ కుంగింది

(మొదటి తరువాయి)

కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

## తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

(మొదటి తరువాయి)

చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ-వీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ-వీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ-ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు- అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు- మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్దరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్ కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎళ్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటాననని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

## ఏసీబీ పట్టుకున్న తహసీల్దార్...



(మొదటి తరువాయి)

ఏసీబీ పట్టుకున్న విషయం తెలిసిందే. సుమారు ఎనిమిది గంటలపాటు కార్యాలయంలో సోదాలు జరిపి ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు, ఇద్దరినీ అరెస్టు చేసినట్లు ప్రకటన కూడా విడుదల చేశారు. కానీ గురువారం లలిత మళ్లీ తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యక్షమై సీట్లో కూర్చొని యధావిధిగా పనులు నిర్వహించడం ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహానికి దారితీసింది. “లంచం కేసులో పట్టుబడ్డ అధికారి ఇంత తేలికగా బయటికి వచ్చి విధుల్లో కూర్చోవడం ఎలా సాధ్యం?” అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో మరో వివాదాస్పద అంశం వెలుగులోకి వచ్చింది. ఎమ్మార్వో తన సంతకం పెట్టి విడుదల చేసిన స్థానికత ధ్రువీకరణ పత్రం ఒకటి ఆన్లైన్‌లో బయటకు రావడం, అది మీడియా చేతికి చిక్కడం స్థానిక పాలనపై మరింత అనుమానాలు రేకెత్తిస్తోంది. ఏసీబీ పట్టుకున్న అధికారులు, మండల స్థాయి కార్యాలయాల్లో జరుగుతున్న పత్రాల గోలమాల్ రెండూ కలిపి ప్రజల్లో అనిశ్చితి పెంచుతున్నాయి. ఆర్డీవో జగదీశ్వరరెడ్డి వివరణ ఇచ్చినా “ఆమె వస్తువులు తీసుకురావడానికి మాత్రమే కార్యాలయానికి వచ్చింది” అని వాస్తవ పరిస్థితులు మాత్రం వేరేలా కనిపిస్తున్నాయి. తహసీల్దార్ సీట్లో కూర్చొని అధికారిక పనులు చేయడం చూసిన ప్రజలు ఆర్డీవో మాటలను విశ్వసించడం లేదు. ఏసీబీ చర్యలు కేవలం కాగితాలకే పరిమితమా? అవినీతి చేసిన వారు రెండు రోజుల్లోనే తిరిగి కుర్చీలో కూర్చోవడమేలాగ? నిజంగా అవినీతి ఆగాలన్న సంకల్పం ప్రభుత్వ యంత్రాంగానికి ఉందా? అనే ప్రశ్నలు ఇప్పుడు ఆమనగల్లు ప్రజల ఆగ్రహ స్వరాలుగా వినిపిస్తున్నాయి.

# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

(మొదటి తరువాయి)

రాష్ట్ర ఏర్పాటు- కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు-ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ- కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది కాదు.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

## నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

(మొదటి తరువాయి)

పొడవైన ఆంటా - సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ- ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు- బీహార్ ప్రభుత్వం చెబుతోంది.’ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

## ఢిల్లీ సీఎం రేఖాగుప్తాకు భద్రత పెంపు

(మొదటి తరువాయి)

రేకెత్తించింది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. ఢిల్లీ సీఎం భద్రతను పెంచింది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ తో Z-కేటగిరీ భద్రతను కల్పించింది. దీంతో ఇవాళ ఉదయం సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సీఎం నివాసానికి చేరుకుంది. సీఎంకు 24 గంటలూ రక్షణ కల్పించేందుకు ముఖ్యమంత్రి నివాసంతోపాటూ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున మోహరించారు. సీఆర్‌పీఎఫ్‌తోపాటూ ఢిల్లీ పోలీసులు, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ సీఎంకు నిరంతరం రక్షణ కల్పించనున్నారు. బుధవారం ఉదయం అధికారిక నివాసంలో ‘జన్ సున్‌వాయి’(ప్రజావాణి) కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి ఆమె దగ్గరికి వచ్చి.. కొన్ని పేపర్లు అందజేశాడు. హఠాత్తుగా ఆమె చేయి పట్టుకుని తనవైపు లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో సీఎం తలకు స్వల్ప గాయమైంది. అక్కడ ఉన్నవారు అతడిని బంధించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని హత్యాయత్నం కేసు నమోదుచేశారు. నిందితుడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్‌భాయ్ సకారియా(42)గా గుర్తించారు. అతడు జంతు ప్రేమికుడిగా తెలుస్తున్నది.

## ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే

(మొదటి తరువాయి)

ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత బండి సంజయ్‌పై ఉందన్నారు. ఎరువుల విషయంలో రైతుల్లో భయాందోళనలు సృష్టించి భారత రాష్ట్ర సమితి నేతలు రాక్షసానందం పొందుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల్లో 60 శాతం మాత్రమే కేంద్రం నుంచి వచ్చింది. అందువల్లే కొంత ఇబ్బంది కలుగుతోంది. రాష్ట్రం నుంచి ఏదైనా సమస్య వస్తే బాధ్యత వహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## సింహం బయటకు వచ్చేది వేటాడేందుకే..!

(మొదటి తరువాయి)

నావికాదళం చేసిన దాడులను సైతం ప్రస్తావించారు. ఇప్పటి వరకు 800 మంది మత్స్యకారులపై దాడి జరిగిందని విజయ్ పేర్కొన్నారు. కచ్చతీవు ద్వీపాన్ని తిరిగి తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల డిమాండ్ మాత్రమే కాదని.. తమిళనాడు గౌరవానికి సంబంధించిందన్నారు. మీరు కచ్చతీవు దీవులను తీసుకురాగలరా? అని ప్రధానిని ప్రశ్నించారు. బీజేపీ తన సైద్ధాంతిక శత్రువని.. డీఎంకే రాజకీయ ప్రత్యర్థి అని విజయ్ స్పష్టం చేశారు. టీవీకే తక్షణ రాజకీయ లాభం కోసం స్థాపించలేదని.. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం పోరాడుతుందన్నారు. టీవీకే చీఫ్ తన ప్రసంగంలో సామాజిక సమస్యలను ప్రస్తావించారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతే తమ పార్టీ తొలి ప్రాధాన్యమని.. రైతులు, యువత, లింగమార్పిడి సమాజం, నిస్సహాయ వృద్ధులు, శారీరకంగా బలహీనంగా ఉన్నవారికి ప్రత్యేక మద్దతు ఇచ్చే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తమ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి ఉందని విజయ్ అన్నారు. విజయ్ తన ప్రసంగాన్ని ‘సింహం ఎప్పుడూ వినోదం కోసం బయటకు రాదు.. వేటాడేందుకు బయటకు వస్తుంది’ అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. టీవీకే కేవలం రాజకీయాల కోసం కాదని.. ప్రజల కోసం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందని విజయ్ సందేశమిచ్చారు.

## 2025 ఆగస్టు 22, శుక్రవారం తెలుగు పంచాంగం




మాసం- పక్షం
శ్రావణ మాసం (అమాంత)
కృష్ణపక్షం
తిథి
చతుర్దశి: ఆగస్టు 21 ఉద. 11:20 - ఆగస్టు 22 ఉద. 08:49 వరకు
అమావాస్య: ఆగస్టు 22 ఉద. 08:49 - ఆగస్టు 23 ఉద. 06:36 వరకు
నక్షత్రం
పుష్యమి: ఆగస్టు 21 సా. 02:42 - ఆగస్టు 22 రా. 01:14 వరకు
ఆశ్లేష: ఆగస్టు 22 రా. 01:14- ఆగస్టు 23 రా. 12:08 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:27 - 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:46
అమృతకాలం: రాత్రి 1:17 - 2:52
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:39 - 12:11
యమగండం: మధ్యాహ్నం 3:14 - 4:46
దుర్ముహూర్తం: ఉదయం 8:13 - 9:04 ఉ
మధ్యాహ్నం 12:59 - 1:50
వర్జ్యం: రాత్రి 1:17 - 2:52

# మెజారిటీ వ్యాధులకు మూలం మనసే





ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పిన మాటను ఒక కార్పొరేట్ హాస్పిటల్ డోర్ దాటగానే ప్రతి ఒక్కరూ గాఢంగా అనుభూతి చెందుతారు. నేటి కాలంలో శారీరక ఆరోగ్యంపై ప్రజలు చాలా శ్రద్ధ చూపుతున్నా, అసలు పట్టించుకోవాల్సింది మానసిక ఆరోగ్యం. ఎందుకంటే మనసు బలహీనమైతే శరీరం కూలిపోతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఇదే మాటను ధృవీకరిస్తోంది.జన్యుపరమైన సమస్యలు, గాయాలు, వైరస్–బాక్టీరియా తప్ప మిగిలిన దీర్ఘకాలిక వ్యాధుల్లో మన భావోద్వేగాలు, జీవనశైలి, ఆలోచనా విధానంనే ప్రధాన పాత్ర పోషిస్తాయి. శారీరక వ్యాధులలో 70 శాతం వరకు మానసిక ఒత్తిడి వల్లే వస్తున్నాయన్నది శాస్త్రీయ అధ్యయనాల స్పష్టమైన నిర్ధారణ.

- **సైకోసోమాటిక్ మోడల్– మనసు నుంచి శరీరానికి**

మనసులో పుట్టిన బాధలు, కోపం, భయం, ఆందోళనలు మెదడు ద్వారా నాడీవ్యవస్థకు సంకేతాలై శరీరానికి చేరుతాయి. ఫలితంగా హార్మోన్ల అసమతుల్యత, ఇమ్యూన్ సిస్టమ్ బలహీనత, అవయవాల పనితీరులో అంతరాయం వస్తుంది. దాంతో మైగ్రేన్ నుంచి IBS వరకు, ఆస్తమా నుంచి నిద్రలేమి వరకు అనేక సమస్యలు మందులు వాడినా పూర్తిగా తగ్గవు.

- **ఒత్తిడి పెంచే ప్రధాన వ్యాధులు**
- హృదయ వ్యాధులు - Emotional stress -హార్ట్ ఎటాక్ రిస్క్
- మధుమేహం - Chronic anger Insulin resistance
- ఆటో ఇమ్యూన్ డిసార్డర్స్ - Emotional suppression - Immune imbalance
- జీర్ణ సమస్యలు - Anxiety -IBS, acid reflux
- చర్మ సమస్యలు – Stress -Psoriasis, eczema

**సైంటిఫిక్ ఆధారాలు**

- అమెరికన్ ఫ్యామిలీ మెడిసిన్ జర్నల్ (2012) ప్రకారం – డాక్టర్‌ను కలిసే రోగుల్లో 60–80 ఫిర్యాదులు (తలనొప్పులు, అలసట, బీపీ, నిద్రలేమి, జీర్ణ సమస్యలు)కి ఒత్తిడే ప్రధాన కారణం.
- ప్రపంచ ఆరోగ్య సంస్థ (2017) – హృదయ వ్యాధులు, డయాబెటీస్, క్యాన్సర్ వంటి నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్‌కి ఒత్తిడి, జీవనశైలి కారకాలు పునాది.
- హార్వర్డ్ మెడికల్ స్కూల్ (2013) – దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల ఇమ్యూన్ సిస్టమ్ బలహీనమై ఇన్ఫ్లమేషన్ పెరిగి, అనేక వ్యాధులు వస్తాయని నిర్ధారణ.

**పరిష్కారం మన చేతుల్లోనే**

- సమతుల్య జీవనశైలి – రోజూ 7–9 గంటల నిద్ర, సమతుల్య ఆహారం, క్రమమైన నడక తప్పనిసరి.
- శ్వాసా వ్యాయామాలు– వాగస్ నర్వ్ బలపడేలా 8–10 నిమిషాల ప్రాక్టీస్.
- భావప్రకటన – రోజూ పది నిమిషాలు మీ భావాలను రాసుకోవడం,CBT వంటి టెక్నిక్స్.
- సామాజిక అనుబంధం – ఎదుటివారి మాట వినడం, ఒంటరితనం తగ్గించుకోవడం.
- విలువలపై ఆలోచన – వారానికోసారి జీవితానికి అర్థం, లక్ష్యం, విలువల లిస్ట్ రాయడం.
- మందులు, డైట్, వ్యాయామానికి తోడు మనసు పటిష్టం అయితేనే శాశ్వత పరిష్కారం.
- తరచూ కౌన్సిలింగ్ – సమస్యలు కొనసాగితే సైకాలజిస్ట్‌ను సంప్రదించడం. మొత్తానికి, వ్యాధి మూలం మనసులో ఉంటే పరిష్కారమూ మనసులో నుంచే ప్రారంభమవుతుంది. శారీరక ఆరోగ్యానికి మానసిక సమతుల్యతే అసలు బలమైన పునాది.

వ్యాసకర్త
**చెరుకు జంగయ్య గౌడ్**



# అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరాల్సిందే

### మర్రి జనార్ధన్ రెడ్డి



**బల్మూరు, ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరాలని టీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. బల్మూరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట ఇన్‌ఛార్జ్ మర్రి జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీపీ కర్ణాకర్ రావు అధ్యక్షత వహించారు. మండలంలోని టీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, “రాజకీయాల్లో వ్యక్తులు వస్తారు, పోతారు. కానీ పార్టీకి బలమైనవారు కార్యకర్తలే. కార్యకర్తలు లేని నాయకుడు ఉండలేడు” అని స్పష్టం చేశారు. కొంతమంది నాయకులు స్వార్థపరంగా రాజకీయాన్ని వాడుకుంటూ, తమ ఆస్తులను కాపాడుకునేందుకు పార్టీలు మారుతుంటారని విమర్శించారు. అలాంటి వారిని నమ్మవద్దని కార్యకర్తలకు పూజించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే ఫోన్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. సమన్వయ కార్యకర్తల సమావేశంలో ఆయన కార్యకర్తలతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, తులసి రామ్, సుదర్శన్ రావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు గులాబీ పార్టీ విజయానికి తమ శ్రమను అంకితం చేస్తామని ప్రకటించారు.

# నిజాంపేట్ శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ఠ మహోత్సవం



**నిజాంపేట్, ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):** 14వ డివిజన్ గోకరాజు రంగారాజు కాలేజీ రోడ్డులోని శ్రీ పాత పెద్దమ్మ దేవాలయం పునః ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన కోలన్ చంద్రశేఖర్ రెడ్డి సహా మాజీ కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# గాజులరామారంలో భారీ కూల్చివేతలు

### అక్రమ నిర్మాణాలకు చెక్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం దేవేందర్ నగర్ సర్వే నెంబర్ 307లో లిస్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు కేటాయించిన ప్రభుత్వ భూమిలో 15 అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. గతంలో అధికారులు కూల్చివేతలకు వెళ్లినప్పుడు కబ్జాదారులు అడ్డుకోవడంతో, ఈసారి పోలీసు భద్రతతో చర్యలు చేపట్టారు.ఎస్ఎఫ్సీ అధికారుల నిర్లక్ష్యంతో గాలిపోచమ్మ బస్తీలో కబ్జాదారులు పాగా వేసినట్లు సమాచారం. సిఫార్సుల ఫోన్ కాల్స్‌కి తలొగ్గకుండా, తహశీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ ఆధ్వర్యంలో జేసీబీలతో కూల్చివేతలు నిర్వహించారు. ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై స్పందించిన కేఎల్ఆర్



**కందుకూర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం దాసర్లపల్లిలో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులు కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ను కలిశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో మహిళా లబ్ధిదారులు తుక్కుగూడ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిసి సమస్యలు వివరించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ, “ప్రజాపాలనలో అర్హులకు అన్యాయం జరగదు. గత వైయస్ ప్రభుత్వంలో ప్రారంభమై నిలిచిపోయిన ఇండ్లను పూర్తి చేస్తాం. టెక్నికల్ సమస్యలతో ఆగిన బిల్లులను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే మంజూరు చేయాలని అధికారులను కోరాం” అని తెలిపారు.ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరైనప్పటికీ, గత బీఆర్ఎస్ పాలనలో నిర్మాణం నిలిచిపోయిందని లబ్ధిదారులు వాపోయారు. త్వరలోనే అన్ని బిల్లులు మంజూరవుతాయని, నిర్మాణాలు పూర్తి చేస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.

# చొప్పదండిలో జనహిత పాదయాత్రకు ఏర్పాట్లు పూర్తి

**కరీంనగర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డీసీసీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మేడిపల్లి సత్యం, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈనెల 24న చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలంలో జనహిత పాదయాత్ర ప్రారంభం కానుందని వారు ప్రకటించారు.ఉప్పరమల్యాల గ్రామం నుండి కుర్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో పాదయాత్ర కొనసాగనుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒక నియోజకవర్గంలో ఈ యాత్ర మొదటి దశలో జరుగుతుందని తెలిపారు.



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చిస్తూ, వారి సమస్యలు తెలుసుకునే లక్ష్యంతో ఈ యాత్రను చేపట్టినట్లు నేతలు వివరించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం యాత్రను సమన్వయం చేస్తుండగా, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 24 సాయంత్రం గంగాధరలో బస అనంతరం, 25 ఉదయం ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం, మొక్కలు నాటే కార్యక్రమంలో పీసీసీ చీఫ్, మీనాక్షి నటరాజన్ పాల్గొంటారు. మహిళా సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్, జిల్లా ముఖ్య కార్యకర్తలతో ఇష్టాగోష్ఠి కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని రాజేందర్ రావు, పద్మాకర్ రెడ్డి, అంజన్ కుమార్, భాస్కర్ రెడ్డి తదితర అనుబంధ సంఘాల నేతలు సమన్వయం చేస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి నామినేషన్

### ఆకులమైలారం గ్రామంలో కేవీఆర్ పూజలు, ప్రజలతో మమేకం



**మహేశ్వరం, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతి పదవికి యూపీఏ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో, ఆయన స్వగ్రామం మాలగూడ ఆకుల మైలారం లో కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేవీఆర్) ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో మమేకమై మాట్లాడిన కేవీఆర్, "సుదర్శన్ రెడ్డి కేవలం అభ్యర్థి కాదు దేశానికి సేవ చేసిన సంఘ సంస్కర్త" అని కొనియాడారు.రైతుబిడ్డగా ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయడం ఈ ప్రాంతానికి గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల ఎంపీలు ఆయన విజయం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడుకుంట్ల -పెద్దగూడెం రహదారి పనులు వెంటనే ప్రారంభించాలి

### బీజేపీ డిమాండ్




**వనపర్తి, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎన్‌హెచ్ 44 నుండి కడుకుంట్ల మీదుగా పెద్దగూడెం వరకు బీటీ రహదారి పనులు నిలిచిపోయిన నేపథ్యంలో, వాటిని వెంటనే ప్రారంభించాలని బీజేపీ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. వనపర్తి మండల అధ్యక్షుడు సుంద వెంకటేష్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి, జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. 2022లో మంజూరైన ఈ రహదారి పనులు రెండు వంతెనల తర్వాత నిలిచిపోయాయని, బిల్లులు చెల్లించకపోవడం వల్లే పనులు ఆగిపోయాయని జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ తెలిపారు. గుంతల రోడ్లతో ప్రజలు నిత్యం నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, వనపర్తి -పెబ్బేరు రహదారిలో నాచహళ్లి వరకు మాత్రమే పనులు జరిగాయని, మిగతా మార్గం వదిలిపెట్టారని విమర్శించారు. విద్యార్థులు, మహిళలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఏవో అధికారికి మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో ఆర్. లోకనాథ్ రెడ్డి, రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, పెద్దిరాజు శ్రీనివాసు గౌడ్, బండారు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫీడె రేటింగ్ టోర్నమెంట్‌కు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు




**విజయవాడ, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈనెల 21 నుంచి 25 వరకు విజయవాడలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫీడె ఓపెన్ చదరంగం పోటీలకు కరీంనగర్‌కు చెందిన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు పాల్గొంటున్నారు. అకాడమీ సీనియర్ కోచ్, డైరెక్టర్ కంకటి అనుప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, 10 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించి ఇంటర్నేషనల్ రేటింగ్ సాధించే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు.క్రీడాకారులతో పాటు కోచ్ రేవిక్ కూడా విజయవాడకు వెళ్లారు. పోటీల్లో పాల్గొంటున్న జీనియస్ చెస్ అకాడమీ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగే అవకాశముందని నిర్వాహకులు భావిస్తున్నారు.

# డ్రగ్ కేసు పేరుతో బెదిరింపులు

### 1930 టోల్‌ఫ్రీకి ఫిర్యాదు చేయండి



**షాద్ నగర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"మీ కొడుకు డ్రగ్ కేసులో పట్టుబడ్డాడు విడిపించాలంటే వెంటనే రూ.30 వేలు ఫోన్ పే చేయండి" అంటూ హిందీలో వచ్చిన వాట్సాప్ కాల్‌తో మద్దూరు పట్టణానికి చెందిన నాగేందర్ కుటుంబం తీవ్ర భయాందోళనకు గురైంది. షాద్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న ఆయన కుమారుడు విశాల్ పేరుతో వచ్చిన ఈ కాల్‌లో, పోలీసులుగా నటిస్తూ కొడుకును కొడుతున్న శబ్దాలు వినిపించడంతో తల్లిదండ్రులు మరింత ఆందోళన చెందారు.బాధితులు డబ్బు పంపేందుకు సిద్ధమవుతున్న సమయంలో, కొడుకు మరో ఫోన్ నుంచి కాల్ చేసి "నాకు ఏమీ కాలేదు" అని చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై ఎస్‌ఐ విజయ్‌కుమార్ స్పందిస్తూ, "ఇలాంటి బెదిరింపు కాల్స్ వస్తే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా సమాచారం ఇవ్వాలి" అని సూచించారు. ఈ ఘటన సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. 'డిజిటల్ అరెస్ట్' తరహాలో జరుగుతున్న ఈ మోసాలు దేశవ్యాప్తంగా పెరుగుతున్నాయని, బాధితులు గోల్డెన్ అవర్లో ఫిర్యాదు చేస్తే డబ్బు రికవరీ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్‌గా కళ్లెం నరేష్ గౌడ్ ప్రమాణస్వీకారం



**బాలాపూర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మామిడిపల్లి గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా కళ్లెం నరేష్ గౌడ్ ప్రమాణస్వీకారం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేవీఆర్) చేతుల మీదుగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు నరేష్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయగా, కార్యక్రమంలో కమిటీ మెంబర్లు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన చైర్మన్ నరేష్ గౌడ్ తెలిపారు.

# కడ్తాల్ సాలార్‌పూర్‌లో కరెంట్ సమస్యల పరిష్కారానికి చర్యలు



**కడ్తాల్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కడ్తాల్ మండలంలోని సాలార్‌పూర్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు అధికారులు స్పందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీత నరసింహా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కరెంట్ ఏఈ, లైన్ మెన్ నరేష్ గ్రామంలో గల్లీ గల్లీ తిరిగి సమస్యలను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి అవసరాలను గుర్తించిన అధికారులు, 12 విద్యుత్ స్తంభాలు, వైర్లు, 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ బుడ్డి అవసరమని గుర్తించారు. అవసరమైన వస్తువులకు ఇష్టమెంటేషన్ పూర్తి చేసి, రేపటి నుంచే పనులు ప్రారంభించనున్నట్లు లైన్ మెన్ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. గ్రామస్థుల సమస్యలపై ఎమ్మెల్యే సహకారంతో అధికారులు స్పందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# 'విశ్వజనని సేవా జ్యోతి' అవార్డు అందుకున్న డాక్టర్ నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్






**హైదరాబాద్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహబూబ్‌నగర్‌కు చెందిన సేవాభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్‌కు విశ్వజనని ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా 'విశ్వ జననీ సేవా జ్యోతి' అవార్డు ప్రదానం చేశారు. సమాజానికి స్వచ్ఛందంగా సేవలందిస్తున్న ఆయన సేవా తత్పరతను గుర్తించిన ఫౌండేషన్ చైర్మన్ బొగ్గరపు బ్రహ్మానందం ఈ పురస్కారాన్ని ప్రకటించారు. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన వేడుకలో రాజేంద్రప్రసాద్ తన తల్లి వరలక్ష్మి గారితో కలిసి ఈ అవార్డును అందుకున్నారు. సినీ ప్రముఖులు ప్రణయ్ కుమార్, రాగిణి, బాలాజీ, జెమినీ, సురేష్, రాజేందర్ కుమార్, జబర్దస్త్ అప్పారావు, డీఎస్పీ రాందాస్, వేణు, మురారి, గీతా సింగ్ తదితరులు అవార్డు ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అవార్డు అందుకున్న అనంతరం డా. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, "సాటిమనిషికి స్వార్థం లేకుండా సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటుంది. సహాయం అనేది వున్నవారికి కాదు, లేనివారికి లబ్ది చేకూరాలి. మనిషికి అవసరమైనది కుడు, గూడు, గుడ్డ. ప్రతి ఒక్కరూ తమకు ఉన్నదానిలో కొంత భాగాన్ని లేనివారికి అందించగలగాలి" అని పేర్కొన్నారు. అడ్వకేట్ ప్రణీత్, పాలమూరు క్రిస్టియన్ కాలనీకి చెందిన పలువురు వ్యక్తులు ఫోన్ ద్వారా, స్వయంగా వచ్చి అభినందనలు తెలిపారు. ఈ అవార్డుకు ఎంపిక చేసిన ఫౌండేషన్ సభ్యులకు, తనను అభినందించిన ప్రతి ఒక్కరికి రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**యాచారం,ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్ పల్లి లో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి హరిత అమ్మవారికి దర్శనం చేసుకొని అమ్మవారికి అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శైలజ శ్రీనివాస్ ముదిరాజ్ మరియు ఆలయ చైర్మన్ ఆలంపల్లి వెంకటయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు కంబాలపల్లి సాయిలు,పెరుమాండ్ల లింగం,ఆలంపల్లి సాయికుమార్,పెరుమాండ్ల మధు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వారాహి డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి డయాగ్నొస్టిక్ సెంటర్ ను ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని కొలన్ రామకృష్ణ రెడ్డి కుమార్తె ప్రజల ఆరోగ్య సేవల కోసం ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆధునిక వైద్య పరికరాలతో, నిపుణుల సేవలతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# తెలుగుగంగ కాలువ మ్యాప్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**చిట్టుమూరు.ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చిట్టుమూరు మండలంలోని తెలుగు గంగ 7 వ బ్రాంచ్ కాలువకు సంబంధించిన మేజర్ కాలువను జిల్లా కలెక్టర్ గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కెనాల్ కింద ఆయకట్టు 5500 ఎకరాలు కలదని ఈ కెనాల్ కు సంబంధించిన భూసేకరణ కు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని తెలిపారు.

# ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

**కరీంనగర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వృద్ధాప్యంలో ఉన్నవారికి కూడా చట్టపరమైన హక్కులు సమానంగా




వర్తిస్తాయి. వారిని నిరాధారణకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది" అని తెలిపారు. అనంతరం ఆశ్రమ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానంతరం స్వాధార్ హోమ్‌ను సందర్శించిన జడ్జి, అక్కడి బాధితులతో ముచ్చటించారు. న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

# ఆగస్టు 23న వనపర్తి జిల్లాకు సమాచార కమిషనర్ల పర్యటన

**వనపర్తి,ఆగస్టు 21: (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లాలో సమాచార హక్కు చట్టం – 2005 క్రింద పెండింగ్‌లో ఉన్న అప్పీలు, ఫిర్యాదుల పరిష్కారానికి రాష్ట్ర సమాచార కమిషనర్లు ఆగస్టు 23న జిల్లాకు రానున్నారని జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి తెలిపారు. గత కొన్నేళ్లుగా సమాచార కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల అనేక అప్పీలు పెండింగ్‌లోనే నిలిచిపోయాయి. తాజాగా ప్రభుత్వం నలుగురు కమిషనర్లను నియమించడంతో అప్పీలు పరిష్కారానికి మార్గం సుగమమైంది. ఈ క్రమంలో సమాచార కమిషనర్లు వైష్ణవి మెర్ల, పి.వి. శ్రీనివాసరావు, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి ఆగస్టు 22న జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించి, పెండింగ్ అప్పీలు విచారణ జరపనున్నారు. అనంతరం 23న వనపర్తి జిల్లాకు చేరుకుని ఉదయం 11.30 గంటలకు సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఐడీసి సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని పౌర సమాచార అధికారులు, అప్పీలేట్ అధికారులు పాల్గొని తమ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులపై వివరణ ఇవ్వనున్నారు. అనంతరం కమిషనర్లు ప్రత్యక్షంగా అప్పీలు విని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను పరిశీలించి తగిన పరిష్కారం చూపనున్నారు. కలెక్టర్ విజయిందిర బోయి మాట్లాడుతూ, "జిల్లాలోని ప్రజలు సమాచార హక్కు చట్టానికి సంబంధించిన తమ ఫిర్యాదులు ఉంటే, కమిషనర్ల ముందుకు వచ్చి వినిపించి పరిష్కరించుకోవచ్చు" అని సూచించారు. అలాగే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# హత్య స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



**వనపర్తి,ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా పానుగల్ మండల కేంద్రంలో జరిగిన హత్య ఘటన స్థలాన్ని గురువారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పరిశీలించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతోందని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు, ఆధారాలను పరిశీలించి, త్వరితగతిన నేరస్థులను పట్టుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, పానుగల్ ఎస్సై శ్రీనివాసులు, పోలీసులు పాల్గొన్నారు.


# నేడే రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి



**వనపర్తి, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మహనీయుడు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలు ఆగస్టు 22వ తేదీ ఉదయం 10:30 గంటలకు వనపర్తిలోని సమితి కళ్యాణమంటపంలో ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా వృత్తి విద్యా కోర్సులు (బి.టెక్, ఎంబిబిఎస్ , వీడియోస్ , అగ్రికల్చర్ బీఎస్సీ , బివిఎస్ , యూజీ , పీజీ తదితర)లో అభ్యసిస్తున్న విద్యార్థి -విద్యార్థినులకు ఉపకార వేతనాలు అందజేయనున్నారు. అలాగే పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించడంతో పాటు, ఎంట్రన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గౌరవించనున్నారు."రెడ్డి సోదరులందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం" అని రెడ్డి సేవా సమితి వనపర్తి అధ్యక్షులు నారాయణరెడ్డి తెలిపారు.
**వివరాల కోసం:** 9440930418 నెంబర్కు ఫోన్ చేయవచ్చని ఆయన అన్నారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో సమావేశమై, రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చొప్పదండి నియోజకవర్గంలో యూరియా పంపిణీ ప్రణాళికాబద్ధంగా సాగాలని, అధికారులతో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ఎరువుల దుకాణాలను తరచూ సందర్శిస్తూ, రైతులకు ఎరువుల లభ్యతపై స్పష్టమైన సమాచారం అందించాల్సిందిగా ఆయన సూచించారు. రైతుల అవసరాలను ముందుగానే గుర్తించి, సరైన సమయానికి ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పమేలా సత్పతికి వివరించారు.

# ఐక్యతకు ప్రతీక వెంకట్రామరెడ్డి

## గంగవరం రామకృష్ణారెడ్డి





**వనపర్తి,ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నేడు మహనీయుడు రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ రెడ్డి సోదరులు, బంధుమిత్రులు, అభిమానులు నివాళులు అర్పించనున్నారు.
ఈ సందర్భంగా సామాజికవేత్త, వక్త గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఐక్యతకు ప్రతీక రాజ బహుదూర్ వెంకట్ రామ్ రెడ్డి అని ఆయన అన్నారు.

**సామాజిక సేవలో ఆదర్శం**
"రాజా బహుదూర్ తన సంపదను సమాజ శ్రేయస్సుకే వినియోగించిన గొప్ప మహనీయుడు. ఆయన జీవితం మనకు సేవాస్ఫూర్తిని నింపుతుంది" అన్నారు.

**విద్యా ప్రోత్సాహకుడు**
"వెనుకబడిన వర్గాల పిల్లలకు చదువు అందేలా పాఠశాలలు, విద్యాసంస్థలు నిర్మించి విద్యా విస్తరణలో ముందంజ వేశారు" అని గుర్తు చేశారు.

**రైతు సంక్షేమ దిశగా**
"చెరువులు, వాగులు నిర్మించి నీటి వనరులను అభివృద్ధి పరచి వ్యవసాయ అభివృద్ధికి పునాది వేశారు" అని వివరించారు.

**ఐక్యతకు ప్రతీక**
"కుల, మత, వర్గ భేదాలు లేకుండా సమాజాన్ని ఒక్కటిగా నిలిపిన రాజా బహుదూర్ నిజమైన ఐక్యత ప్రతీక" అని గంగవరం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# అచ్చంపేటలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ



**అచ్చంపేట, ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో గురువారం జరిగిన సంక్షేమ కార్యక్రమం ప్రజల హృదయాలను తాకింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ ప్రజా భవన్ మరియు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ అనేది దేవుడిచ్చిన వరం లాంటిది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. ప్రతి కుటుంబానికి భరోసా కలిగించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం రఘు, యువజన రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు రాజగోపాల్, మాజీ ఎంపీపీ రామనాథం, బల్మూర్ మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, చత్రు కాసన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేడు లో ఇందిరమ్మ మోడల్ ఇల్లు ప్రారంభానికి సిద్ధం




**ఎలిగేడు, ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపెల్లి నియోజకవర్గంలోని ఎలిగేడు గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇల్లు నేడు శుక్రవారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 12 గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి ఇందిరమ్మ పథకం కింద గృహ నిర్మాణాలు మంజూరు చేసింది. ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల నిధులు కేటాయించగా, ఆ మొత్తంతో నిర్మాణం పూర్తవుతుందా అనే సందేహాలు పేద వర్గాల్లో వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సూచించిన కొలతలతో నమూనా ఇల్లు నిర్మించి ప్రజలకు ప్రదర్శనగా అందుబాటులోకి తీసుకువచ్చారు. మోడల్ ఇల్లు చూసిన లబ్ధిదారులు అదే నమూనాను అనుసరించి తమ గృహాలను నిర్మించేందుకు ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందిరమ్మ పథకం ద్వారా పేదలకు గృహ భద్రత కల్పించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మోడల్ ఇల్లు ప్రారంభం ద్వారా లబ్ధిదారుల్లో నమ్మకం పెరిగి, నిర్మాణాల వేగం పెరగనుందని అధికారులు భావిస్తున్నారు.

# ఎలిగేడు రాములపల్లిలో బైక్ కల్వర్టును ఢీకొని వ్యక్తి మృతి



**ఎలిగేడు, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలంలోని రాములపల్లి గ్రామం వద్ద బైక్ కల్వర్టును ఢీకొన్న ఘటనలో తోట మల్లారెడ్డి (60) అనే వ్యక్తి మృతి చెందాడు. రామడుగు మండలం వెంకట్రావుపల్లెకు చెందిన మల్లారెడ్డి ఈ నెల 20న రాత్రి ద్విచక్ర వాహనంపై పెద్దపెల్లికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కల్వర్టును ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలు వచ్చి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎలిగేడు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మృతుని కుమారుడు తోట రిషికేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఎలిగేడు ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ కేంద్రం ప్రారంభం



**ఎలిగేడు, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ సేవల కేంద్రం గురువారం ప్రారంభమైంది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రం శనివారం వరకు అందుబాటులో ఉంటుందని ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు. ఆధార్ కార్డులో మార్పులు, అప్డేట్ చేసుకోవాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రారంభ రోజైన గురువారం 29 మంది ఆధార్ అప్డేట్ చేసుకున్నారని వెల్లడించారు.

# ఎలిగేడులో యూరియా సరఫరా సజావుగా కొనసాగుతోంది

## -చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి



**ఎలిగేడు, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో రైతులకు అవసరమైన యూరియా సరఫరా నిరాటంకంగా కొనసాగుతోందని సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ఇప్పటివరకు 506.60 టన్నులు అంటే 11,257 బస్తాల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఎలిగేడు మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "రైతులు యూరియా కొరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రానున్న రోజుల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా కొనసాగుతుంది" అని హామీ ఇచ్చారు. యూరియా సరఫరా విషయంలో కృషి చేస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావు, మండల వ్యవసాయ అధికారి ఎం. ఉమాపతికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దెబ్బతిన్న రోడ్లపై మంత్రి సమీక్ష

## డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష



**నల్లగొండ, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీ వెడ్మ బొజ్జు,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్,ఇ.ఎన్.సి.జయభారతి,సి.ఈ.రాజేశ్వర్ రెడ్డి,ఎస్.ఈ.ధర్మారెడ్డి సహా పలువురు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.. హ్యామ్ రోడ్లు,నేషనల్ హైవేలకు సంబంధించిన అంశాలతో పాటు,ఇటీవల వరదల కారణంగా దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్లపై మంత్రి సమగ్రంగా ఆరా తీశారు.

# శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరానికి భారీ విరాళం




**షాద్‌నగర్, ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్‌నగర్‌లోని శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప దేవాలయంలో నూతనంగా నిర్మించబోతున్న రాజగోపురానికి విశేష విరాళం అందింది. లింగైక్య రెటికల్ చెన్నబసప్ప కుమారుడు శ్రీ రెటికల్ విశ్వేశ్వర్, శ్రీమతి విశాల దంపతులు కలిసి లక్షా పదకొండు వేల నూటా పదహారు రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని దేవాలయ అధ్యక్షులు శ్రీ లష్కర్ ఆంజనేయులకు, అర్చకుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ వారు హర్షం వ్యక్తం చేస్తూ, “ఆ దేవదేవుని కరుణా కృపా కటాక్షాలతో రెటికల్ వంశాభివృద్ధి జరగాలని, సర్వకాలాల యందు సర్వావస్థల యందు సదా శివుని ఆశీస్సులు ఆ కుటుంబంపై ఉండాలని” ఆకాంక్షించారు.కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, రెటికల్ చంద్రకాంత్, చేగురి మల్లప్ప, సత్యనారాయణ సింగ్ తదితరులు పాల్గొన్నారు. విరాళం అందించిన దంపతుల సేవాభావం ఆలయ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు.

# పాత బకాయిలు విడుదల చేయకపోతే ఉద్యమమే



**వీణవంక, ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఎలుపాక గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద హరితహారం కార్యక్రమంలో పాల్గొంటున్న కార్మికులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. కార్మికులతో మాట్లాడిన ఆయన, గత మూడు నెలలుగా మండల వ్యాప్తంగా పాత బకాయిలు విడుదల కాకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే బకాయిలు విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన శ్రీనివాస్, లేనిపక్షంలో కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని రోజుకి రూ.800 కూలి, సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని కోరారు. అలాగే పని ప్రదేశాల్లో తాగునీరు, వాటర్ టెంట్, మెడికల్ కిట్లు వంటి వసతులు కల్పించాలని, 333 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదరాజు రెడ్డి, పిల్లి శంకర్, మొండయ్య, కొమురయ్య, చంద్రయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు. పాత బకాయిలు విడుదలపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్ల ప్రజల్లో నమ్మకం తగ్గిపోతుందని సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు.

# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

## ప్రజా సమస్యలపై స్పందించిన ప్రణవ్



**హుజురాబాద్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల నాణ్యతను పరిశీలించేందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, దాని భాగంగా ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ప్రత్యక్షంగా రోగులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తనిఖీ సందర్భంగా పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి వచ్చాయి. వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ తనిఖీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనతో కలిసి పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కష్టాలు

-మాజీ మంత్రి ,ఎమ్మెల్యే :గుంటకండ్ల జగదీష్ రెడ్డి
-నల్లగొండ టిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి
-సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి గాదరి కిషోర్ కుమార్



**నల్లగొండ ,ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దాదాపు నెల రోజులుగా రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో యూరియాకు సంబంధించిన కొరతను రైతులు ఎదుర్కొంటున్నారని ఆ కొరత ఇంకా తీవ్రమయ్యే ప్రమాదం ఉందని రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు లైన్లో పెట్టుకొని రకరకాల అవస్థలు పడుతున్నారని కానీ ప్రభుత్వము చీమ కుట్టి నట్లుగా కూడా లేదని వ్యవసాయ రంగంపై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎకరాకి 20 వేల రూపాయల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధారపడి ఉంటుందని రైతులు విత్తనాల కోసం ఎరువుల కోసం ఇబ్బందులు దారుణమని ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలుకు రైతులు ఇబ్బంది పడ్డారని యూరియా కొరత వెనుక కొంతమంది మంత్రులు అధికారులు ఉన్నారని కమిషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమిషన్లు తీసుకుంటున్నారని గతంలో మేము వస్తే అన్ని తెస్తామన్న ఈ ప్రభుత్వం ఢిల్లీకి 56 సార్లు వెళ్లినా కనీసం ఎరువులు తెలియలేకపోయారని పోలీసుల తో పహారా లాఠీచార్జ్ , తో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకొని పదవులు తెచ్చుకున్న కాంగ్రెస్ నేతలకు రైతులను కాళ్లు పెట్టుకొనే దుస్థితికి తెచ్చారని తెలిపారు ఇంతవరకు జిల్లా పరిస్థితిని ఇద్దరు మంత్రులు ఉండి కూడా కనీసం రివ్యూ చేయలేకపోయారని జిల్లా రైతులు ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధం కావాలని ప్రతి ఎకరాకు కావలసిన యూరియా అందించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అని దీనిని మంత్రికి చేతకాక అధికారులతో తప్పుడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారని కొరతలేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు అధికారుల ప్రకటనలు నిజమైతే రైతులు ఇవ్వాళ కూడా ఎందుకు క్యూ లైన్ లో ఉన్నారో చెప్పాలని తెలిపారు.

# బడి అంటే గుడి లాంటిది,గ్రామంలో ఒక్కొక్క కులానికి ఒక గుడి ఉంటుంది కానీ ఊరందరి గుడి బడి మాత్రమే

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రంలో సరస్వతీ శిశు మందిర్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి సరస్వతి శిశు మందిర్ భవనాన్ని కర్పొరేట్ స్థాయిలో కట్టించిన ఇడెం శ్రీనివాస్ గారిని ప్రత్యేకంగా అభినందించారు..ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయాలనే తపన ఉండాలని కుటుంబం కోసమే కాకుండా సమాజం కోసం కూడా ఆలోచన చేసినప్పుడే సమాజంలో పేదరికం అనేది ఉండదన్నారు.. భగవంతుడి ఆశీర్వాదం వల్ల ఆర్థికంగా బలంగా ఉండి సమాజానికి సేవచేసే శక్తి ఉండి కూడా సమాజ సేవ చేయకపోవడం నా దృష్టిలో నేరమన్నారు.. సహాయం చేయాలంటే వందల కోట్ల రూపాయలు అవసరం లేదని సాయం చేయాలన్న మనసు బుద్ధి ఉండాలి అన్నారు.. ధనవంతులు,మేధావులు,చదువుకున్న వారు పేదల పక్షాన పని చేయాలని అప్పుడు పేదలకు కష్టాలు ఉండవన్నారు.. బడి అంటే గుడి లాంటిదని గ్రామాలలో ఒక్కొక్క కులానికి ఒక గుడి ఉంటుందని కానీ ఊరందరికి గుడి బడి ఒకటే అని అన్నారు..మొదటి విడతగా ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని,ప్రభుత్వం ద్వారా కొందరు వ్యక్తుల సహాయ సహకారాల ద్వారా అభివృద్ధి చేసుకుందామన్నారు.. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదని,నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ ఆదర్శం నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమన్నారు.

# వినాయక మంటపాలకు ఉచిత విద్యుత్ అందించండి

## విద్యుత్ శాఖకు బీజేపీ వినతి



**కరీంనగర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు కానున్న వినాయక మంటపాలకు ఉచిత విద్యుత్ అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విద్యుత్ శాఖ ఎస్.ఈ.కి వినతిపత్రం సమర్పించారు. ఈనెల 27న ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, కన్నుల పండుగలా జరగనున్నాయని ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా వినాయక మంటపాల ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. మంటపాలకు అవసరమైన విద్యుత్‌ను ప్రభుత్వపరంగా ఉచితంగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్‌లు, నియంత్రికలు, స్తంభాల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లూజ్ లైన్లు, ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్తంభాల విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విద్యుత్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బాస సత్యనారాయణ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట్ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బండ రమణ రెడ్డి, కసార్ల ఆనంద్, రాపర్తి ప్రసాద్, దండు కొమురయ్య, కోలగని శ్రీనివాస్, గుజ్జ శ్రీనివాస్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ను పరామర్శించిన వైకాపా నాయకులు



**రాపూరు.ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తండ్రి మేరిగ ఆనందరావు ఇటీవల మృతి చెందారు.గురువారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ను నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి,మాజీ మంత్రి రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి ,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి మేరిగ మురళీధర్ నివాసానికి చేరుకొని ఆనందరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులుకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నవరాత్రులను శాంతియుతంగా,
# భద్రతతో నిర్వహించాలి
**కమిషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన పలు భద్రతా మార్గదర్శకాలను విడుదల చేశారు. మండపాల ఏర్పాటుకు ముందుగా పోలీస్ అనుమతి తప్పనిసరి. గణేష్ ప్రతిమ ఎత్తు, మండప స్థలం, నిమజ్జన వివరాలను తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్లో నమోదు చేయాలి. అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, సూచనలు మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి. విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలి. అగ్ని ప్రమాద నివారణకు నీటి బకెట్లు, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలి. శబ్ద కాలుష్యం నివారణకు పరిమిత శబ్దంతో కేవలం రెండు స్పీకర్లను మాత్రమే వినియోగించాలి. మండపం వద్ద 24 గంటల వాలంటీర్ ఉండాలి. నిమజ్జన సమయంలో కనీసం ఐదుగురు బాధ్యత గల సభ్యులు ఉండాలి. మద్యం సేవించడం, పేకాట, లక్కీ డ్రాలు, అసభ్య నృత్యాలు, మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రసంగాలు పూర్తిగా నిషేధం. పోలీస్ తనిఖీల కోసం పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలి. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలి. శాంతియుతంగా, భద్రతతో గణేష్ నవరాత్రులు జరగాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు.

# ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్ధతి వేతనాలు చెల్లించండి: తపస్ డిమాండ్




**కరీంనగర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో వీణవంక మండలంలోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వడ్నాల జగన్మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావులు మాట్లాడుతూ, ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 పద్ధతి కింద వేతనాలు చెల్లించేందుకు ప్రభుత్వం ఇప్పటివరకు ఉత్తర్వులు జారీ చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించడంతో పాటు, మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలాడి సత్యనారాయణ రావు, కత్తి శ్రీకాంత్, ఎం. సతీష్ కుమార్, బివి మాధవరావు, ఆకుల చంద్రశేఖర్, గుమ్ముల రాజశేఖర్, బండ వెంకటేశ్వర్లు, దాసరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా తీజ్ ఉత్సవాలు



**హుస్నాబాద్, ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ బంజారా భవన్‌లో తీజ్ పండుగను సాంప్రదాయ వైభవంతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని, సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి పూజలు చేసి, బంజారా మహిళలతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తీజ్ పండుగ గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, బంజారాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. బంజారా భవన నిర్మాణానికి నిధులు సమకూర్చిన విషయాన్ని గుర్తుచేసి, పూర్తి చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు. ఉత్సవాల్లో మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల భరోసా సర్వే పకడ్బందీగా నిర్వహించాలి
**-: కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో ఐదు సంవత్సరాల లోపు పిల్లల ఆరోగ్య పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించేందుకు బాల భరోసా కార్యక్రమం కింద చేపట్టిన సర్వేను మరింత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఈ అంశంపై సమీక్ష సమావేశం జరిగింది. జిల్లాలోని సుమారు 42 వేల మంది చిన్నారులపై అంగన్వాడీ టీచర్లు, ఆర్.బి.ఎస్.కే సిబ్బంది 42 అంశాలతో కూడిన ప్రశ్నావళి ఆధారంగా సర్వే నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. అయితే, ఈ సర్వేను మరోసారి పునః పరిశీలించి, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను ఖచ్చితంగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సర్వే లోపంగా జరిగితే, అర్హులైన పిల్లలు ప్రభుత్వ సేవలకు దూరమవుతారని ఆమె హెచ్చరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చిన తరువాత, ప్రత్యేక అవసరాలున్న పిల్లల కోసం చేపట్టాల్సిన చర్యలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. అతిగా బరువు తక్కువగా ఉన్న చిన్నారులను గుర్తించి, ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్ఆర్సీ కేంద్రానికి రిఫర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వైద్యాధికారి వెంకటరమణ, ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత, పిఓ సనా, సిడిపివోలు సబిత, నర్సింగారాణి, సుగుణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశిష్ట సంస్కృతికి ప్రతీక బోనాలు
**-కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్**



**కడ్తాల్, ఆగస్టు 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వంపుగూడ గ్రామాలలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు శాల్వాతో సన్మానించారు ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ మన ప్రాంతంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో ప్రతి ఒక్కరు కలకలలాడాలని,గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్ సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి గంప శ్రీను గుప్తా మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్ మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రవీణ్ మాజీ ఎంపీటీసీ రమేష్ నరసింహ యువ నాయకులు రాజేందర్ యాదవ్ శ్రీకాంత్ యాదవ్ శివ యాదవ్ వాస్ దేవా రెడ్డి కృష్ణ గౌడు, శ్రీశైలం గౌడ్ నరేష్ యాదవ్ కొండల్ యాదవ్ మధుకర్ యాదవ్ బాల కుమార్ గౌడ్ గ్రామస్తులు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# బచ్చన్నపేట లో ఆర్య వైశ్య నూతన భవన ప్రారంభోత్సవానికి హాజరైన ఉప్పల





**జనగామ జిల్లా ఆగస్టు21 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బచ్చన్నపేట లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్య వైశ్య వాసవి భవనం నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త . ఈ సందర్భగా బచ్చన్నపేట ఆర్య వైశ్య సంఘం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్య వైశు ్యలు అన్ని రంగాల్లో రాణించాలని రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని త్వరలో లక్ష మందితో సభ పెడుతున్నాం అని అన్ని రాజకీయ పార్టీలు ఆర్య వైశ్యులకు సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, ఎమ్మెల్యే , ఎంపీ సీట్లు కేటాయించాలి అని ఆయన అన్నారు. ఆర్య వైశ్యులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కాల్వ సుజాత , మరియు కాపర్తి హరి ప్రసాద్, చంద్రమౌళి ,జగదీశ్ , బచ్చన్న పేట పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు జిల్లా రాజేశ్వర్ , ప్రధాన కార్యదర్శి సిరిపురం రాజేశం, గౌరవ అధ్యక్షులు పిన్న ఉపేందర్ , ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కొత్తపల్లి కాషిపతి ప్రధాన కార్యదర్శి ఉపేందర్, కోశాధికారి రాపాక విజయ్ ఐవీఎఫ్ సలహాదారు , మాజీ ఉపసర్పంచ్ బజ్జల వేణుగోపాల్, పాలకుర్తి మండల అధ్యక్షులు బిజ్జాల సోమన్న, మండల కన్వీనర్ వెంకన్న మండల యూత్ నాయకుడు సునీల్, ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి పై అంగన్వాడీ టీచర్లకు శిక్షణ




**కరీంనగర్, ఆగస్టు 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మీటింగ్ హాల్లో అంగన్వాడీ టీచర్లకు హెచ్ఐవి పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ, హెచ్ఐవి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలపై అంగన్వాడీ కార్యకర్తలు పూర్తి అవగాహన కలిగి, ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తుల పట్ల ఆదరణ చూపాలని, వివక్షకు గురిచేయరాదని తెలిపారు. ఏఆర్టీ మందుల వాడకం ద్వారా జీవిత కాలం పొడిగించుకోవచ్చని, సమాజంలో వారికి అన్ని హక్కులు ఉన్నాయని వివరించారు. అదనపు వైద్య అధికారి డాక్టర్ సుధ మాట్లాడుతూ, ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని, పాజిటివ్ వచ్చినట్లయితే ఏఆర్టీ మందుల వాడకం ద్వారా పుట్టబోయే శిశువుకు హెచ్ఐవి సోకకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ శిక్షణలో డాక్టర్ సన జవేరియా, డెమో రాజగోపాల్, సఖి కన్సల్టెంట్ లక్ష్మి, డాప్కో టీం సభ్యులు, అడ్వకేట్ హేమంతా పటేల్, లీగల్ కౌన్సిలర్ సంధ్యారాణి, డిపిహెచ్ఎన్ఓ విమల, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి విజయోత్సవ సభను జయప్రదం చేయండి
**టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమనేని వందనాదేవి**




**సత్తెనపల్లి.ఆగస్టు21 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ నుంచి అమలు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తూ ఆగస్టు 23 శనివారం సాయంత్రం 3 గంటలకు సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ లో విజయోత్సవ సభ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ,మంత్రులు,ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. కావున నియోజకవర్గ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ భీమనేని వందనాదేవి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తోట అంబిక, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు మన్నవ శారద దేవి, గొర్రెపాటి సుశీల, కొట్టరు శ్రావణి, బోడెంపూడి రాజేశ్వరి పిలుపునిచ్చారు.

# బిజినెస్

## జీఎస్టీలో ఇకపై రెండు స్లాబులే..

### కేంద్రం ప్రతిపాదనకు మంత్రుల బృందం ఆమోదం




వస్తువులు, సేవల పన్ను విధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం అంగీకరించింది. 12, 28 శాతం శ్లాబులు తొలగించి 5, 18 శాతం శ్లాబులు మాత్రమే ఉంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ మేరకు మంత్రుల బృందం ఆమోదం తెలిపింది.జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ.. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన కమిటీకి ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల మంత్రులతో కూడిన బృందం తాజాగా ఆమోదం తెలిపింది. ఆల్ట్రా లగ్జరీ, సిన్ గూడ్స్ (సిగరెట్లు వంటివి)పై 40 శాతం పన్ను విధించడం కూడా కేంద్ర ప్రతిపాదనలో ఉందని యూపీ ఆర్థికమంత్రి సురేష్ కుమార్ ఖన్నా తెలిపారు. 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులు 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులు 18 శాతంలోకి రానున్నట్లు తెలిసింది.ప్రస్తుతం జీఎస్టీలో కనీస పన్ను 5 శాతం స్లాబులో రోజువారీ నిత్యావసర వస్తూత్పత్తులున్నాయి. ఇక స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్, ఆయా రకాల సేవలపై 18 శాతం, పొగాకు, ఇతర విలాసవంతమైన ఐటమ్స్‌పై గరిష్ఠంగా 28 శాతం పన్నులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే అదనంగా పాన్ మసాలా, లగ్జరీ కార్లు తదితరాలపై జీఎస్టీ నష్టపరిహార సెస్సును కూడా విధిస్తున్నారు. జీఎస్టీ అమలుతో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి వాటిల్లుతున్న నష్టాలను భర్తీ చేయడానికే ఈ సెస్సు. అలాగే కొన్ని నిత్యావసరాలకు జీఎస్టీ మినహాయింపుండగా.. ప్రత్యేకంగా వజ్రాలు, సానబెట్టిన రత్నాలు, బంగారంపై 0.25 శాతం నుంచి 3 శాతం వరకు జీఎస్టీ విధిస్తున్నారు.

## రూ.799 ప్లాన్ కొనసాగుతుంది.. క్లారిటీ ఇచ్చిన జియో..!

రిలయన్స్ జియో రూ.799 రీఛార్జి ప్లాన్ని రద్దు చేసినట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. ఆ ప్లాన్ కొనసాగుతూనే ఉంటుందని, యూజర్లు ఎప్పటిలాగే రీఛార్జి చేసుకోవచ్చని స్పష్టతనిచ్చింది. జియో వెబ్‌సైట్, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లలో ఈ ప్లాన్ అందుబాటులో ఉందని కంపెనీ వివరించింది. యూజర్ల అవసరాలకు అనుగుణంగా, అందుబాటు ధరలో రీచార్జ్ ప్లాన్స్‌ను అందించేందుకు కట్టుబడి ఉన్నామని జియో పేర్కొంది. రూ.799 ప్లాన్ ద్వారా 84 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 1.5జీబీ డేటా, అపరిమిత కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయని కంపెనీ చెప్పింది. రిలయన్స్ జియో ప్రస్తుతం మార్కెట్ లిస్టింగ్‌కు సిద్ధమవుతున్నది. ఈ క్రమంలో పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు వినియోగదారుల నుంచి వచ్చే సగటు ఆదాయాన్ని పెంచుకోవడానికి అవసరం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో తక్కువ ధరలో అందించే రూ.249, రూ.799 తొలగించినట్లుగా వార్తలు వచ్చాయి. ఎయిర్ టెల్ సైతం రూ.249 ప్లాన్‌ను తొలగించింది.




## పసిడి ప్రియులకు శుభవార్త..

### ముచ్చటగా మూడో రోజు తగ్గిన బంగారం ధర.. తులం ఎంతంటే?



బంగారం కొనాలనుకుంటున్న వారికి గుడ్ న్యూస్. వరుసగా మూడో రోజు కూడా బులియన్ మార్కెట్లో బంగారం ధర భారీగా తగ్గుతోంది. బంగారం ధర తగ్గే వరకు వేచి చూస్తున్న పసిడి ప్రియులకు ఇది మంచి సమయంగా చెప్పవచ్చు. ఫెడరల్ రిజర్వ్ ముఖ్యమైన సమావేశం, ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాలను పెట్టుబడిదారులు గమనిస్తున్నారు. అందుకే ఈ సమయంలో స్టాక్ మార్కెట్, కమోడిటీ మార్కెట్‌లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఇది బులియన్ మార్కెట్‌ను అంటే బంగారం, వెండి వ్యాపారాన్ని కూడా ప్రభావితం చేసింది. గురువారం కూడా బంగారం, వెండి ధరలలో స్వల్ప తగ్గుదల కనిపించింది. ధరల తగ్గుదల కారణంగా గోల్డ్, సిల్వర్ మునుపటి కంటే కొంచెం చౌకగా మారాయి. ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,140గా ఉంది. 22 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ. 91,790గా ఉంది. ఇక కిలో కిలో వెండి ధర రూ. 1,24,900లకు చేరుకుంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,140ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,790 గా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,140లు ఉండగా, అదే 22 క్యారెట్ల ధర రూ.91,790 గా ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ.1,00,140 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,790 లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,01,180, 22 క్యారెట్ల ధర రూ.92,750 లుగా ఉంది.


వెండి ధర విషయానికి వస్తే.. పసిడితో పాటుగానే వెండి ధర కూడా తగ్గుముఖం పట్టింది. వెండి గ్రాము ధర రూ.124.90లు ఉండగా, కిలో వెండి ధర రూ. 1,24,900లు ధర పలుకుతోంది.

# స్పోర్ట్స్

## ఆసియా కప్ కోసం.. ఫవరేట్ జట్టును ప్రకటించిన సునీల్ గవాస్కర్..!

### హిట్టర్లకు దక్కని ఛాన్స్..!

భారత మాజీ దిగ్గజ బ్యాట్స్‌మెన్, కామెంటేటర్ సునీల్ గవాస్కర్ ఆసియా కప్-2025 కోసం తనకు ఇష్టమైన 11 మంది సభ్యులతో జట్టును ప్రకటించాడు. ఆయన జట్టులో పలువురి ఆటగాళ్ల పేర్లు మాత్రం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. హిట్టర్లకు చోటు కల్పించలేదు. గవాస్కర్ టీమ్ క్రికెట్ అభిమానులతో పాటు పండితులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. గవాస్కర్ ప్లేయింగ్-11లో అనుభవం, కొత్తవారికి పెద్దపీట వేశారు. టాప్ ఆర్డర్‌లో దూకుడుగా ఆడే బ్యాట్స్‌మెన్ ఉన్నప్పటికీ.. బౌలింగ్ లైనప్‌లో వైవిధ్యం కనిపించింది. సంజు శాంసన్‌కు గవార్కర్ ప్లేయింగ్-11లో ఓపెనింగ్ నుంచి తప్పించి.. ఆ బాధ్యతలను అభిషేక్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు. తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మూడు, నాలుగు స్థానాల్లో బ్యాటింగ్ బాధ్యతలను అప్పగించారు.అయితే, గవాస్కర్ ఐదోస్థానంలో శాంసన్‌కు వికెట్ కీపర్‌గా బాధ్యతలు



అప్పగించి అందరికీ షాక్ ఇచ్చారు. జితేష్ శర్మను గవాస్కర్ జట్టులో చోటివ్వలేదు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌లను ఆల్ రౌండర్ల కేటగిరిలో ఎంపిక చేశారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే జట్టులో ఇద్దరు స్పెషలిస్ట్ స్పినర్లకు ఛాన్స్ ఇచ్చారు. ఫాస్ట్ బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లకు, స్పిన్ బాధ్యతలను కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అప్పగించారు. గవాస్కర్ జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు, ముగ్గురు స్పినర్లతో సమతూకంగా ఉంది. దాంతో పాటు అభిషేక్ శర్మ, తిలక్ వర్మ సైతం పార్ట్‌టైమ్ స్పిన్ బౌలింగ్ చేయగల నైపుణ్యం ఉంది.

అయితే, గవాస్కర్ తన జట్టులో నలుగురు ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు. శివం దుబే, జితేష్ శర్మ, హర్షిత్ రాణా, రింకు సింగ్ వంటి ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు. జట్టులో సీనియర్, యువ ఆటగాళ్లకు సమతూకంతో జట్టును ఎంపిక చేసేందుకు గవాస్కర్ ప్రయత్నించారు.

**గవాస్కర్ 11 మంది సభ్యుల జట్టు ఇదే..**

అభిషేక్ శర్మ
శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్)
తిలక్ వర్మ
సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్)
సంజు శాంసన్ (వికెట్ కీపర్)
హార్దిక్ పాండ్యా
అక్షర్ పటేల్
అర్ష్‌దీప్ సింగ్
జస్‌ప్రీత్ బుమ్రా
వరుణ్ చక్రవర్తి
కుల్దీప్ యాదవ్

## ముంబయి జట్టుకు షాక్.. కెప్టెన్సీకి అజింక్య రహానే గుడ్ బై..!

సుదీర్ఘమైన దేశవాళీ క్రికెట్ సీజన్ ప్రారంభానికి ముందు ముంబయి క్రికెట్ జట్టుతో పాటు అభిమానులకు షాక్ తగిలింది. సీనియర్ బ్యాట్స్‌మెన్ అజింక్య రహానే కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. జట్టు కొత్త నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇదే సమయం మంచి సమయమని పేర్కొన్నాడు. ముంబయి జట్టుకు నాయకత్వం వహించడం, టోర్నమెంట్ గెలువడం తనకు చాలా గౌరవమని పేర్కొన్నాడు. ఇప్పుడు కొత్త దేశవాళి సీజన్ ప్రారంభం కానుందని.. కొత్త బాధ్యతల కోసం.. కొత్త కెప్టెన్సీని సిద్ధం చేయడం అవసరమని తాను భావిస్తున్నానని.. ఈ మేరకు కెప్టెన్సీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను బ్యాట్స్‌మెన్‌గా పూర్తిగా కట్టుబడి ఉంటానని.. తాజా ట్రోఫీని గెలిచే లక్ష్యంతో మంబయి తరఫున ఆడటాన్ని కొనసాగిస్తానని పేర్కొన్నారు.రహానే కెప్టెన్సీలో ముంబయి దేశీయ క్రికెట్‌లో స్థిరత్వం సాధించడంతో పాటు విజేతగా



నిలిచింది. రహానే నాయకత్వంలో ముంబయి 2023-24 సీజన్‌లో రంజీ ట్రోఫీని గెలిచింది. 2024-25లో ఇరానీ కప్, 2022-23లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలోనూ జట్టును విజయపథంలో నడిపించాడు. ఈ విజయాలు రహానే కెప్టెన్సీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాయి. 201 ఫస్ట్-క్లాస్ మ్యాచుల్లో 14వేల కంటే ఎక్కువ పరుగులు చేసిన రహానే.. కెప్టెన్సీని వదులుకున్నా తాను మాత్రం రిటైర్డ్ కావడం లేదని స్పష్టం చేశాడు. అన్ని ఫార్మాట్లలో బ్యాట్స్‌మన్‌గా ఆడుతూనే ఉంటానని చెప్పుకొచ్చారు. బ్యాట్స్‌మన్ పాత్రలో పూర్తి ఉత్సాహంతో, నిబద్ధతతో ఆడుతానని రహానే చెప్పాడు.ముంబయి జట్టులో ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. వీరందరికీ నాయతక్వ లక్షణాలు ఉన్నాయి. రహానే నిర్ణయంతో రాబోయే కాలంలో జట్టుకు కొత్తగా దిశా నిర్దేశం చేస్తుందని భావిస్తున్నారు. కొత్తగా కెప్టెన్సీ రేసులో శ్రేయాస్ అయ్యర్ ముందున్నాడు. రహానే చివరిసారిగా ఐపీఎల్‌లో కోల్‌కతా తరఫున బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో 13 మ్యాచ్‌ల్లో 390 పరుగులు చేశాడు. ముంబయి కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలనే నిర్ణయంతో.. రాబోయే సీజన్‌లో కేకేఆర్ అతన్ని కెప్టెన్‌గా కొనసాగిస్తుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది అక్టోబర్ 15 నుంచి కొత్త రంజీ సీజన్ మొదలు కానున్నది. ముంబయి జట్టు తన తొలి మ్యాచ్‌ను జమ్మూ కశ్మీర్‌తో ఆడనున్నది.

## బీసీసీఐ కీలక నిర్ణయం.. !

### చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడిగింపు..!



భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని పొడిగించినట్లు సమాచారం. ఆయన పదవీకాలాన్ని 2026 జూన్ వరకు పొడిగించినట్లుగా పలు నివేదికలు తెలిపాయి. అయితే, అగార్కర్ నేతృత్వంలో భారత్ జట్టు వరుసగా 2024 టీ20 ప్రపంచకప్, 2025 చాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రతిష్టాత్మక టైటిల్స్‌ను సాధించింది. దాంతో సెలక్షన్ కమిటీపై బీసీసీఐ పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ.. అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్‌ను పొడిగించినట్లుగా పలు నివేదికలు తెలిపాయి. 'అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, జట్టులో విజయవంతమైన మార్పులు తీసుకురావడంలో సఫలమైంది. అగార్కర్ తన పదవీకాలంలో భారత జట్టును ఒక్కటి కాదు.. రెండు ప్రతిష్ఠాత్మక టైటిళ్లను గెలిపించడమే కాకుండా, టెస్టులు, టీ20 జట్లలో మార్పులను ప్రవేశపెట్టాడు' అని ఓ బీసీసీఐ అధికారి పేర్కొన్నారు. దాంతో ఈ నిర్ణయం, అగార్కర్ తన కాంట్రాక్ట్ పొడిగింపును కొన్ని నెలల క్రితమే అంగీకరించడంతో మరింత స్పష్టమైంది.ప్రస్తుత సెలక్షన్ ప్యానెల్‌లో ఎస్ఎస్ దాస్, సుబ్రతో బెనర్జీ, అజయ్ రాత్రా, ఎస్ శరత్ సభ్యులుగా ఉన్నారు. సెప్టెంబర్‌లో జరిగే బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో కమిటీలో మార్పులను చేసే అవకాశం ఉందని సమాచారం. శరత్ స్థానాన్ని భర్తీ చేసే అవకాశం ఉందని.. దాస్, బెనర్జీ స్థానాల విషయంలో సమీక్షించనున్నట్లు తెలుస్తున్నది. సమావేశం తర్వాత బోర్డు సెలక్షన్ కమిటీ సభ్యుల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలుస్తున్నది. సీనియర్ మహిళా, జూనియర్ పురుషుల సెలక్షన్ కమిటీల్లోనూ మార్పులు చేయనున్నట్లు తెలుస్తున్నది. నీతు డేవిడ్, ఆరతి వైద్య, మిథు ముఖర్జీలతో కూడిన మహిళా ప్యానెల్ ఐదేళ్ల పదవీకాలం పూర్తయ్యింది. బీసీసీఐ నిబంధనల ప్రకారం. ఐదేళ్లు గరిష్ట పదవీకాలం. రాబోయే వారాల్లో కొత్త సభ్యుల కోసం దరఖాస్తులను ఆహ్వానించనున్నది. ఇ దిలా ఉండగా.. ఆటగాళ్ల పనిభారం నిర్వహణ విషయంలో, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో సెలక్షన్ కమిటీ అనుసరిస్తున్న విధానంపై అగార్కర్ మాట్లాడారు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ఆందోళనలను ప్రస్తావిస్తూ.. అధికారిక పనిభారం ప్రణాళిక లేదని, అయితే జట్టు నిర్వహణ, వైద్య సిబ్బంది మధ్య సమన్వయం ఉంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. 'సహజంగానే, ఇంగ్లండ్ సిరీస్ తర్వాత కూడా విరామం దొరికింది. జట్టు నిర్వహణ, ఫిజియోలు, సంబంధిత వ్యక్తులు ఎల్లప్పుడూ సంప్రదింపులు జరుపుతున్నారు.